# 8

# క్రైస్తవ స్వాతంత్ర్యమును గూర్చిన పాఠము అవసరమున్న ఒక సంఘము

## (1 కొరింథీయులకు 8:1-13, 10; 14-11:1)

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 8వ అధ్యాయములో పౌలు సంఘము ద్వారా లేవనెత్తిన మరొక ఆసక్తికరమైన ప్రశ్న: "విగ్రహములకు అర్పించిన వాటిని తినుటను గూర్చి" ఏంటీ అనుదానిని ప్రస్తావించాడు.[1] ఆయన దానిని గూర్చిన చర్చను 9:1–10: 13లో ఆపివేసిన తరువాత అటువంటి సమస్యలను పరిష్కరించుట మరియు విగ్రహారాధన ఎంతటి ప్రమాదాకరమైనదో ఉదహరించి చూపుటకు తిరిగి దానిని గూర్చిన 10:14లో పునః ప్రారంబించాడు.

విగ్రహములకు అర్పించినవాటిని తినుటయనేది కొరింథీలోని క్రైస్తవులకు ప్రాముఖ్యమైనదైయుండవచ్చు. విగ్రహారాధన వారి ఊరిని చుట్టుముట్టింది; అది ఒక ఆరాధన విధానముగానే కాక అది జీవన విధానమాయెను. అటువంటి సమాజములో క్రైస్తవులు ఎట్లు జీవించవలసిన వారైయున్నారు? ఉదాహరణకు వారు విగ్రహముల యొక్క ఆలయమునకు వెళ్ళి వాళ్ళ స్నేహితులతో కలసి విగ్రహములకు అర్పించిన మాంసమును తినవచ్చునా? విగ్రహముల యొక్క దేవాలయములోనికి వెళ్లి వాటికి అర్పించినవాటి విందులోను పాల్గొనుట తప్పా? మాంసము దుకాణములో వారు కొనే మాంసము విగ్రహములకు అర్పించినదా? అని ప్రశ్నించవచ్చునా? అవిశ్వాసిచే వడ్డించబడిన మాంసము క్రైస్తవులు తినవచ్చా?

విగ్రహములకు అర్పించిన వాటిని తినుటను గూర్చి చెప్పుతూ పౌలు క్రైస్తవుల యొక్క స్వేచ్ఛ యొక్క ఉపయోగమును మరియు దురుపయోగమును గూర్చి కూడా భోదించెను (8:9).

### క్రైస్తవులుకు స్వేచ్ఛ ఇవ్వబడింది (8:1–6)

క్రైస్తవులు కొన్నింటిని చేయుటలో స్వేచ్ఛను కలిగియున్నప్పటికిని యితర క్రైస్తవులు వాటిని చేయుట తప్పు అనుకొంటున్న వాటిని గూర్చి పౌలు ఉద్ఘాటించెను. ఆయన యిలా అన్నాడు,

> విగ్రహములకు బలిగా అర్పించినవాటి విషయము:–మనమందరము జ్ఞానము గలవారమని యెరుగుదుము. జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును. ఒకడు తనకేమైనను తెలియుననుకొని యుంటే, తాను తెలిసికొనవలసినట్టు ఇంకను ఏమియు తెలిసికొనినవాడు కాడు. ఒకడు దేవుని ప్రేమించిన యెడల అతడు దేవునికి ఎరుకైనవాడే. కాబట్టి విగ్రహములకు బలిగా అర్పించినవాటిని తినుట విషయము:–లోకమందు విగ్రహము వట్టిదనియు, ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము. దేవతలనబడినవారును ప్రభువులనబడినవారును అనేకులున్నారు. ఆకాశమందైనను భూవిమీదనైనను దేవతలనబడినవియున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి;

ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు ప్రభువు ఒక్కడే; ఆయన యేసు క్రీస్తు; ఆయనద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయనద్వారా కలిగినవారము (1 కొరింథీయులకు 8:1-6).

పౌలు పాతనిబంధన గ్రంథములో క్రైస్తవ సిద్ధాంతమును గూర్చి చెప్పుచూ (ద్వితీయోపదేశకాండము 6:4 చూడుము) అబద్ధ దేవతలు, లేదా నామకార్థపు దేవుళ్ళ యొక్క ఉనికిని గూర్చి తెలియజేసెను. "విగ్రహముల వంటివి లేవు" అనే ఆయన యొక్క మాట అర్థము విగ్రహములలో ఉనికి లేదు అని చెప్పుట అనగా వాటికి జీవము లేదు మరియు శక్తి కూడా లేదు.

విగ్రహములనేవి వట్టివి కాబట్టి వాటికి అర్పించిన మాంసము విగ్రహములచే మలినము చేయబడినవి కావు అని పౌలు చెప్పాడు. ఒక మాంసము ముద్ద రాయి దగ్గర ఉంచితే ఆ రాయి ఆ మాంసమును ఆత్మీయముగా మలినము చేయునా? విగ్రహము రాయి మాత్రమే కానీ మరేది కాదు. మాంసమును విగ్రహము దగ్గర ఉంచినంత మాత్రాన అది దానిని చెడ్డదిగా చేయదు. "భోజనమనే విషయములో దేవుడు మనలను మెచ్చుకొనడు" అని పౌలు 8వ వచనములో వివరించెను. పాత నిబంధన గ్రంథములోని భోజన పదార్థములను గూర్చిన ఏ ఆజ్ఞ కూడా నేడు క్రైస్తవులకు వర్తించదు (1 కొరింథీయులకు 10:19; 25 మార్కు 7:19 రోమీయులకు 14:14). కాబట్టి కొందరు ఈ ఆలోచనను అంగీకరించక పోయినప్పటికీ, ఈ సహోదరులు వారు కోరుకున్న దానిని (విగ్రహములకు అర్పించినప్పటికి) స్వేచ్ఛగా తినవచ్చును.

## క్రైస్తవ స్వాతంత్ర్యము అనునది దురుపయోగము కారాదు (8:7-13; 10:14-29)

క్రైస్తవులు తమకు గల స్వాతంత్ర్యమును దురుపయోగము చేసుకొనే అవకాశమును గూర్చి చెప్పుటయే పౌలు యొక్క ఈ పత్రిక యొక్క ప్రధాన ఉద్దేశము. క్రైస్తవులు స్వేచ్ఛ లేదా స్వాతంత్ర్యమును దురుపయోగముచేయు మూడు విధానాలను గూర్చి పౌలు వివరించాడు.

*మొదట, "మీకు కలిగియున్న యీ స్వాతంత్ర్యము వలన బలహీనులకు అభ్యంతరము కలుగకుండ చూచుకొనుడి," అని పౌలు చెప్పాడు* (8:9-13).

విగ్రహములకు అర్పించినవి తినుటలో తప్పేమీ లేదు అని చెప్పిన తరువాత ఈ వాస్తవాన్ని ఇంకా అనేకులు అర్థము చేసుకొనలేదు అని చెప్పచూ పౌలు ముందుకు సాగెను. క్రైస్తవులగుటకు ముందు సంఘములో కొందరు విగ్రహములను ఆరాధించుట అలవాటు పడ్డ వారి యొక్క చెక్క మరియు రాతి విగ్రహములు శక్తికలవని నమ్మియుండిరి. వారు సువార్తను అంగీకరించినప్పటికి వారి యొక్క మనస్సాక్షి ఇంకను వారి యొక్క పూర్వపు విగ్రహముల యొక్క ఆచారములను బట్టి ప్రభావితము చేయబడుచున్నది. విగ్రహములకు అర్పించిన మాంసము విగ్రహముల యొక్క ప్రత్యక్షతచే అత్మీయముగా ప్రభావితము చేయబడినదని వారు నమ్ముచుండిరి. కాబట్టి అటువంటిది తినినట్టయితే, వారు తప్పు చేయుచున్నారని నమ్ముచున్నారు కాబట్టి వారి యొక్క మనస్సాక్షి అపవిత్రము చేయబడినది.[3]

క్రైస్తవుడు "విగ్రహముల యొక్క ఆలయములో" అర్పించిన వాటిని తినినప్పుడు వారు మరింత జ్ఞానము కలిగిన వారుగా కనిపించే ఒక పరిస్థితి ఆయన గ్రహించెను.

ప్రాముఖ్యమైన విషయమేమంటే విగ్రహాలయములు విగ్రహములను ఆరాధించుటకు కట్టబడినవి కాక ప్రజలు కలుసుకొని సహవాసము కలిగియుండుటకు, మరియు పండుగ కాలములో కలసి భోజనము చేయటకు కూడా కట్టబడనవి. బహుశా క్రైస్తవులు అటువంటి ప్రదేశములకు ఆహ్వానించబడి యుండవచ్చు. అంతేగాక వారికి వడ్డింపబడిన మాంసము విగ్రహములకు అర్పించినదైయుండవచ్చు. అయితే జ్ఞానవంతుడైన క్రైస్తవుడు ఇది విగ్రహములకు అర్పించినదని జ్ఞానము లేకుండా తనకు వడ్డించిన వాటిని సంతోషముగా భుజించుటకు వస్తుండవచ్చు కాని బలహీనమైన మనస్సాక్షి కలిగిన (8:11) క్రైస్తవుడు అతని చూసి మరియు తనలో తాను యిలా ఆలోచిస్తుండవచ్చు, "అతడు చేయగలిగిన యెడల, నేనూ చేయగలను." విగ్రహములకు అర్పించిన దాని మాంసమును కొంత తినవచ్చును. – అయితే అతడు తినగానే అతిని మనస్సాక్షి నేరారోపణ చేయవచ్చును: నీవు విగ్రహములకు అర్పించిన దానిని తినుచున్నావు; నీవు తప్పు చేశావు." "కావున అతడు పాపం" చేసి, అతడు "నాశనమగును" (8:11; రోమీయులకు 14:15, 23 చూడుము).[5]

ఈ పాపము విషయములో ఎవరు నిందింతులు? జ్ఞానవంతుడైన అనగా బలమైన మనస్సాక్షి కలిగినవాడే నిందితుడు ఎట్లనగా: "ఎవని కొరకు క్రీస్తు చనిపోయెనో ఆ బలహీనుడైన ఆ నీ సహోదరుడు నీ జ్ఞానమును బట్టి నశించును. ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను వారి బలహీనమైన మనస్సాక్షి ని నొప్పించుటవలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగుచున్నారు" అని పౌలు చెప్పాడు (8:11, 12).

ఈ దృష్టాంతములో, జ్ఞానం కలిగిన క్రైస్తవుడు ఏంచేసి యుండవచ్చు ? విగ్రహములకు అర్పించినది తినడానికి పూర్తి స్వేచ్ఛ ఉన్నప్పటికి అతని పని తన సహోదరుని భంగపరచునని తెలిసినప్పుడు అతడు అట్టి పనిని చేయకుండా వెనుదిరగవలసి యుండవలెను. 13వ వచనములో "కాబట్టి భోజన పదార్థమువలన నా సహోదరునికి అభ్యంతరము కలిగిన యెడల, నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండటకై నేనెన్నటికిని మాంసము తినను"[6] అని చెప్పుచూ తనను తాను మాదిరిగా కనపరచుకొనుచుండెను.

పౌలు యొక్క సూచనలను మనమెట్లు అలవరచుకొనవలెను? క్రైస్తవులు అనేక పనులు తప్పు అని అనుకొనవచ్చు. స్త్రీలు ముసుకు కప్పుకొనవలెనా? ప్రభు రాత్రి భోజనములో ఒకటి కంటె ఎక్కువ ద్రాక్షరసపు కప్పులను వాడుట సరియైనదేనా? ప్రశ్న ఎదైనప్పటికిని జ్ఞానవంతుడైన ఒకడు తాను చేయునది సరియైనదైనప్పటికి అతడు తన క్రియలు మరొక క్రైస్తవునిచే తప్పు చేయించే అవకాశమును పరిగణలోనికి తీసుకొనవలెను. అటువంటప్పుడు వాక్యము అతనిని అనుమతించినప్పటికిని అతడు అట్టి క్రియచేయుటనుండి వెనుతిరగవలెను.

ఒక సహోదరుని "భాదించడం" కాదు–పాపంచేయునట్లు (8:11) చేయువానిని గూర్చి పౌలు మాట్లాడుచుండుటను మనం గుర్తించాలి. ఇక్కడ పౌలు ఒకడు తనకు నచ్చినది ఏదో చేయుట ద్వారా కొందరిని దుఃఖపరచుటను గూర్చి ఆలోచించడం లేదు. ఇతరులు తప్పు చేస్తున్నారు అనుకొను సహోదరుడు తమ క్రియలను బట్టి తప్పుచేయని వారు సంఘము పై తమ నిర్ణయమును రుద్దడానికి ఈ వాక్యభాగమును ఉపయోగించరాదు. ఏది ఏమైనప్పటికి, ఈ నియమము లేదా సూత్రానికి గల అర్హతలు ఈ నియామాన్ని రద్దుచేయరాదు. అధిక జ్ఞానవంతుడైన సహోదరులు ఇతరులు తప్పు చేయుటకు కారణమగునట్లుగా తమ స్వేచ్ఛను లేదా స్వాతంత్ర్యమును కారణము చేయరాదు.

*రెండవదిగా, "చేయకూడని చెడును చేస్తుండుట వలన మీకున్న స్వాతంత్ర్యమును దురుపయోగం చేయవచ్చు"* (10:20-22) అని పౌలు చెప్పాడు. మొదట "పౌలు క్రైస్తవ స్వేచ్ఛను గూర్చియైన తన చర్చను కొనసాగిస్తు అతను తనలో తాను విభేదించినట్లుగా కనిపించాడు. అతడు దేవాలయములో విగ్రహములకు అర్పించినవాటిలో తినటము తప్పుకాదని మొదట చెప్పాడు, కానీ ఇక్కడ ఇప్పుడు "విగ్రహముల యొక్క ఆలయములో ఉండుటయే తప్పు మీరును వారిలో ఏకమగుచున్నారు" అని అనుచున్నాడు.

ఇది ఒక దానికొకటి విభిన్నమైనదిగా ఉందా? కాదు, 8వ అధ్యాయములో పౌలు *దేవాలయము ఆవరణములో కలిసి భోజనము చేయుట* అనగా సహవాస సంబంధ బోజనమును గూర్చి మాట్లాడుచున్నాడు. 10వ అధ్యాయములో పౌలు *విగ్రహారాధన జరుగుచోటున విగ్రహములను ఆరాధించువారు దేవాలయములో హజ్జరై వాటికి అర్పించిన వాటిలో భాగము పంచుకొనుటను గూర్చి మాట్లాడుచున్నాడు.*[7] మూడు వాస్తవాలు ఈ విషయమును నిరూపిస్తున్నాయి. 1. "విగ్రహారాధనకు దూరముగా పారిపోండి" అని చెప్పుచూ పౌలు ఈ వాక్యమును ప్రారంభించెను (10:14) - అనగా "విగ్రహములను ఆరాధించుటనుండి వైదొలగండి" అని చెప్పుచున్నాడు. 2. పౌలు విగ్రహారాధికుల యొక్క విగ్రహార్పిత వాటిని తినుటను క్రైస్తవులు ప్రభుబల్లను స్వీకరించుట మరియు యూదులు వారి బలియర్పణలలో పాలుపంచుకొనుటతోను పోల్చుచున్నాడు (10:16-18). పౌలు విగ్రహారాధుకులు యొక్క మత సంబంధమైన విందులను గూర్చి మాట్లాడుచున్నాడు అని ఈ పోలిక తెలియజేస్తుంది. 3. పౌలు దయ్యముల బల్లను గూర్చి తెలుపుతూ దానిని ప్రభువు బల్లతో పోల్చెను (10:21) మరల "దయ్యముల బల్ల" అనగా మత సంబంధమైన విగ్రహ సంబంధమైన వేడుకతో పోల్చాడు.

కావున, "విగ్రహములైనను" లేక "విగ్రహములకు అర్పించునదైనను" వట్టివైనందున (10:19), విగ్రహములకు అర్పించినవాటిని తినుట తప్పేమీ కాదు, అయితే విగ్రహమునకు ఆరాధిస్తునట్టుగా అన్యుల మత పరమైన పండుగలో పాల్గొనుట పాపము. బహుశ, విగ్రహములు నిజముగా ఉనికిలో లేవని జ్ఞానము కలిగిన వారు ఉప్పొంగుచు యిలా ఆలోచించారు; "విగ్రహముల రూపంలో ఉన్న దేవుళ్ళు నిజానికి లేనందున, అన్యజనులు మతసంబందమైన కార్యాములలో వారు అర్పించు బలులు అర్థరహితమైనవి. నేను కావలయుననుకుంటే అట్టి కార్యాములలో పాల్గొనవచ్చును." అయితే పౌలు యిలాంటి అలోచనను గద్దించాడు. వారు అట్టి కార్యములలో పాల్గొటవలన, దయ్యములతో సహవసం చేయుచున్నారని గద్దించాడు (10:21)! దేవుడు రోషముగల దేవుడు, ఆయన తనను మాత్రమే ఆరాధించాలని కోరుకొనుచున్నాడని వారు తప్పక గుర్తు చేసుకోవాలి (10:22).[8]

మనము కూడా మన క్రైస్తవ విశ్వాసమును ఏది కావాలంటే అది చేసుకొనవచ్చును అనుకునేంతగా విస్తరించరాదు. దేవుడు తాను అంగీకరించని మత సంబంధమైన కార్యక్రమములలో పాల్గొనడానికి మనకు కూడా స్వేచ్ఛను ఇవ్వలేదు.[9]

*మూడవదిగా, మన పొరుగువారు అభ్యంతరపడులాగున మన క్రైస్తవ స్వేచ్ఛను ఉపయోగించుటయనేది ఆ స్వేచ్ఛను నిందల పాలు చేయడమే (10:23-29అ).*

ఆయన సూచనలను బట్టి తలెత్తే అభ్యంతరమును గూర్చి మాట్లాడాడు. జ్ఞానవంతులైనవారు ఈ విధముగా చెప్పవచ్చు. "అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని

అన్నియు చేయదగినవి కావు అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగజేయవు" (10:23). ఏదైన క్రియ చట్ట బద్ధమైనప్పటికి, ఇతరులు తడబడకుండా ఇతరులు నిర్మించబడులాగున క్రైస్తవులు తమ బాధ్యతను తప్పక గుర్తు చేసుకొనవలెను అనీ పౌలు జ్ఞాపకము చేసాడు. మనము మన పొరుగువారి యొక్క మేలును గూర్చి తప్పక ఆలోచించవలెను.

తరువాత పౌలు దేవుడిచ్చిన ఈ నియమాన్ని రెండు ప్రత్యేక పరిస్థితులకు అన్వయించాడు. "మనస్సాక్షి నిమిత్తము ఏ విచారణయు చేయక కటికవాని అంగడిలో అమ్మునదేదో దానిని తినవచ్చును" (10:25) అని ఆయన క్రైస్తవులకు సూచించాడు. ఎందుకు వారికి అంత స్వేచ్ఛ ఇవ్వబడింది? ఎందుకనగా కలిగియున్నదంతయు దేవుని యొద్దనుండి వచ్చినది (10:26).

తరువాత "అవిశ్వాసులలో ఒకడు మిమ్మును విందుకు పిలిచినప్పుడు వెళ్ళుటకు మీకు మనస్సుండిన యెడల మీకు వడ్డించినది ఏదో దాని గూర్చి మనస్సాక్షి నిమిత్తము ఏ విచారణయు చేయక తినుడి; అయితే ఎవడైనను మీతో – ఇది బలి అర్పించబడినదని చెప్పిన యెడల అట్లు తెలిపినవాని నిమిత్తమును మనస్సాక్షి నిమిత్తమును తినకుడి" (10:2, 28అ) అని పౌలు చెప్పాడు. ఎందుకు ఈ జాగ్రత్త చాలా అవసరమైయున్నది? "మనస్సాక్షి నిమిత్తమనగా నీ స్వంత మనస్సాక్షి నిమిత్తము కాదు ఎదుటివాని మనస్సాక్షి నిమిత్తమే యీలాగు చెప్పుచున్నాను" (10:28ఆ, 29అ).

ఓ వ్యక్తిగా పౌలు ఇక్కడ చింత కలిగియున్నాడు బలహీనమైన మనస్సాక్షి గలవాని గూర్చి కాదు కానీ అవిశ్వాసియైన వాని గూర్చియై యున్నది. "అయితే ఎవడైనను మీలో – ఇది బలి అర్పింపబడినవని చెప్పిన యెడల అట్లు తెలిపినవాని నిమిత్తమును మనస్సాక్షి నిమిత్తమును తినకుడి" అని ఆయన క్రైస్తవులకు తెలియజెప్పాడు. అవిశ్వాసులు ఆ మాంసము ఎక్కడనుండి తేబడిందో క్రైస్తవులు చెప్పినప్పుడు క్రైస్తవుడు అటువంటి మాంసము తినుట చూసినప్పుడు అట్టి అవిశ్వాసి యొక్క మనస్సాక్షి గాయపడును అని చూపబడుతుంది. కాబట్టి అది విగ్రహములకు అర్పించబడినది అని అతడు బయలుపరచాడు కాబట్టి క్రైస్తవులు దానిని తినకుండవలెను.

క్రైస్తవులు కేవలము క్రైస్తవులు మాత్రమే తమ యొక్క స్వేచ్ఛను ఉపయోగించుట పట్ల ఎలా స్పందించుచున్నారని చింత కలిగియుండకూడదు కానీ అవిశ్వాసులు కూడా తమ స్వేచ్ఛను ఉపయోగించుట పట్ల ఎట్లు స్పందించుచున్నారని తప్పక ఆలోచన కలిగియుండవలెను. సంఘములోని వారు లోకములోని వారు ఎలా స్పందిస్తారో పరిగణలోనికి తీసుకొనక కేవలము మనకు స్వేచ్ఛ ఉంది కాబట్టి ఏదైనా చేయవచ్చు అని చెప్పుట కేవలము మన స్వేచ్ఛను దురుపయోగపరచుకొనుటయే.

## క్రైస్తవ స్వేచ్ఛ అనేది కొన్ని ప్రత్యేక నియమాల ద్వారా నియంత్రించబడుచున్నది (10:2ఎబి–11:1)

పౌలు క్రైస్తవ స్వేచ్ఛను 10:29–11:1లో ముగించాడు. ఈ వాక్యభాగములో (6:12; 10:23ను పోల్చండి) పౌలు తన సూచనలను తిరస్కరించు వారిని గూర్చి మాట్లాడెను. విగ్రహములకు అర్పించిన వాటిని తినకూడదని దేవుడు వారిని అడ్డగించిన వాడు కాదు అని ఎరిగిన వారు ఆయన వ్రాసిన వాటిని తిరస్కరించుచున్నారని ఆయన ఊహించెను.

“అది సరికాదు” అని క్రైస్తవులు స్పందించవచ్చు. ఎందుకనగా వేరొక మనస్సాక్షిని బట్టి నా స్వాతంత్ర్య విషయములో తీర్పు తీర్చబడనేల? నేను కృతజ్ఞతతో పుచ్చుకొనిన యెడల నేను దేని నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నానో దాని నిమిత్తము నేను దూషించబడనేల? (10:29బి, 30).

చెడ్డదైన వైఖరిని కలిగియున్నందుకు అటువంటి ప్రజలను గద్దించుటలో మనము శక్తి గలవారమై యుండవలెను. క్రైస్తవులు తమ స్వేచ్ఛను ఉపయోగించుటను గూర్చి పౌలు రెండు నియమాలను ఏర్పాటు చేయుటలో మాత్రమే స్పందించాడు. వాస్తవానికి క్రైస్తవులు చేయు ప్రతిదానిని ఈ నియమాలు నడిపించవలసియున్నది.

**“దేవుని మహిమ కొరకే అంతయు చేయండి”**

తినుటయైనా లేదా త్రాగుటయైనా లేదా మరేదైనా, అంతయు దేవునికి మహిమ వచ్చు విధానములో జరిగించుచున్నామా లేదా ఆ కొరంథీలో ఉన్న సహోదరుడు తప్పక గురి చూసుకొనవలెను. నిజానికి, తన మేలును, స్వేచ్ఛను, కడుపును, భోజనమును తన హక్కును చూచుకొనువాడు దేవునిని మహిమ పరచుటకు ఆలోచించువాడు కాడు (10:31 చూడు).

**ఎవరికిని అటంకము కలిగించవద్దు**

ఎందుకు వారు ఎవరికిని – ఎవరికి అనగా అవిశ్వాసులైన యూదులకు , లేదా గ్రీకులకు లేదా సంఘమునకు ఎందుకు ఇబ్బంది లేదా ఆటంకమును కలిగించరాదు? ఇతరులకు మేలు కలుగులాగున రక్షించబడులాగున పౌలు యొక్క ఉదాహరణను క్రైస్తవులుగా పాటించవలెను (10:32, 33; 11:1)

క్రైస్తవులముగా మనకు స్వేచ్ఛ ఇవ్వబడింది, ఈ రెండు గొప్ప ఆలోచనలకంటే ఎక్కువగా చేయునట్లు మన స్వేచ్ఛను ఉపయోగించరాదు. మనము నిర్ణయాలు తీసుకొనే ముందు “మనము చేయునది దేవునికి మహిమ కలిగించునదా?” ఇది ఇతర క్రైస్తవులకు మరియు అవిశ్వాసములకు సహకారముగా ఉండునా? అని మనలను మనము ప్రశ్నించుకొనవలెను.

## ముగింపు

చాలా సంఘములలో, సంఘస్తులు చాలా తరుచూ అనేక విషయాలను బట్టి ఒకరిలో ఒకరు విభేదిస్తుంటారు. ఎట్టి పరిస్థితులలో కూడా మనము దేనినైనా సంఘముగా నమ్మునట్లు లేదా మనకు నచ్చినట్టే దేనినైనా చేయుటలో మనకు స్వేచ్ఛ లేదు కానీ ప్రతివారు తమ నిర్ణయాలను వ్యక్త పరచడానికి దేవుడు ఒక షరుతులతో కూడిన స్వేచ్ఛను ఇస్తున్నాడు. మనతో విభేదించకుండునట్లు ఇతరుల హక్కులను గౌరవిస్తూ మనము మన స్వేచ్ఛను సంతోషిస్తూ, మన స్వేచ్ఛను ఎత్తి పట్టుకొనవలెను.

అదే సమయములో, ఇతరులు అత్మీయంగా కాక క్రీస్తునందు మన సహోదరులు పాపము చేయకుండు లేదా మన సహోదరులు రక్షించబడకుండా చేయుట ద్వారా మనము మన స్వేచ్ఛను నిందల పాలు చేసుకొనకుండునట్లు జాగ్రత్త పడవలెను. అన్నింటికి పైగా, మనము చేయు ప్రతిది కూడా ఈ రెండు గొప్ప నియమాలచే నడిపించబడవలెను. అవేవనగా, మనమేది చేసిననూ అది దేవునికి మహిమకరముగా ఉండవలెను మరియు ఇతరులకు

ప్రయోజనకరముగా ఉండవలెను. మన ఈ రెండు నియమాలలో నడిపించబడినట్లైతే మనము పౌలును మరియు క్రీస్తును అనుకరిస్తున్నాము.

---

సూచనలు

[1]సమస్య దేవాలయంలో విగ్రహారాధననుండి పుట్టినది విగ్రహములను ఆరాంధించువాడు దేవాలయమునకు వెళ్లి దేవునికి (విగ్రహానికి) జంతుబలి అర్పించి దానిలో కొంత భాగం బలిపీఠము పై దహనము చేసి, మాంసము యాజకులకు మరియు ఆరాధికులకు ఇవ్వబడుచున్నది. ఇంకా ఏమైనా మిగిలితే అది తక్కువ రేటుకు మార్కెటు ప్రాంతములో అమ్మబడును (Darrell Conley, *1 Corinthians,* The Living Way [Shreveport, La.: Lambert Book House, 1975], 55.) [2]అందరు జ్ఞానము కలిగియున్నారు అని పౌలు చెప్పాడు – అందుకు దేవుడ ఒక్కడే అని విగ్రహములు వట్టివనీ జ్ఞానమును కలిగియున్నారు. తరువాత, పౌలు, కొందరికి యిట్టి జ్ఞానం లేదు అని చెప్పాడు (8:7). కొరుటలో ఉన్న క్రైస్తవులు దేవుడు ఒక్కడే అని జ్ఞానము కలిగుయున్నారు, అయితే ఇంకను అందురు ఈ క్రైస్తవ సిద్ధాంతము లేదా విశ్వాసము యొక్క అన్వయింపును అర్థము చేసుకొనలేదు అనేది పౌలు యొక్క ఉద్దేశము అని మనము అర్థము చేసుకొనవచ్చు. 8:1–3లో ఈ జ్ఞానము ఎంత ప్రాముఖ్యమైనదో ప్రేమను కలిగియుండటము కూడా అంతే ప్రాముఖ్యమైనది. కొందరు తాము కలిగిన జ్ఞానమును బట్టి మరియు ప్రేమను లేక పొదువును బట్టి గర్వముతో వ్యవహరించుచున్నారు. [3]Raymond C. Kelcy, *First Corinthians,* The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1967), 250. [4]ఒకడు తన మనస్సాక్షికి వ్యతిరేఖముగా ఏదైనా చేసినప్పుడు అతడు పాపము చేస్తున్నాడు అని రోమీయులకు 14:23 తెలియజేస్తుంది. [5]విగ్రహముల దేవాలయములో తినుట తప్పని పౌలు చెప్పలేదు; తన సహోదరుడు తప్పుచేయునట్టుగా చేయుటయే తప్పు. 11వ అధ్యాయములో పౌలు విభిన్నమైన పరిస్థితులను గూర్చి మాట్లాడుచున్నాడు – అని మత సంబంధమైన విగ్రహాల ఉత్సవాలు లేదా పండుగలలో పాల్గొంటున్న ఒక క్రైస్తవుని గూర్చిన సందర్భము చెప్పబడిన ఈ సందర్భానికి సమాన రూపమైన కోణాన్ని ఇచార్డ్. ఇ. ఓస్టర్ అనే వారు వ్యక్తపరిచారు. (Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 1995], 199.) యితర వ్యాఖ్యాన కర్తలు దీనితో ఏకీభవించడం లేదు. విగ్రహ దేవాలయములో క్రైస్తవులు తినుటను పౌలు ఆమోదించడం లేదు అని అనుమానిస్తున్నారు (James Burton Coffman, *Commentary on 1 and 2 Corinthians* [Austin, Tex.: Firm Foundation Publishing House, 1977], 126.) [6]అధ్యాయములో ఈ విషయమును విస్తరించుటకు పౌలు 9వ అధ్యాయములో తనను తాను మాదిరిగా ఉపయోగించుకొనెను. [7]బహుశా ఈ సందార్భాలు క్రైస్తవులు "విగ్రహములకు సంబధించిన భోజన పధార్థములలో పాల్గొనుటను" లేదా విగ్రహారాదన బలి అర్పించిన భోజన పదార్థములను కలిగియుండవచ్చు (Oster, 241-42). [8]22వ వచనములో పౌలు ఇంతకు ముందు తన పత్రికలలో చేసినట్లే ప్రశ్నలను ఉపయోగిస్తూ వాస్తవాలను ప్రత్యక్ష పరిచాడు. "ప్రభువునకు రోషము పుట్టించెదమా? ఆయనకంటే మనము బలవంతులమా?" దీని ఉద్దేశము ఎమనగా, కొరింథీయులు విగ్రహారాధన సంబందిత కార్యక్రమములలో పాల్గొనుచున్నారు కాబట్టి వారు దేవునికి ఉగ్రతను కలుగచేస్తారు అనునదియే. ఎందుకనగా వారు ఆయన కంటె "బలవంతులు కారు" వారు ఈ విధముగా ఆయనకు కోపము కలిగించినట్టయితే వారు ఆయన యొక్క శిక్షను అనుభవిత్తురు. [9]అటువంటి కార్యక్రమాలకు హాజరు అయ్యేవారు అక్కడకు వచ్చిన వారికి సువార్తను అందించే లక్ష్యముతో హాజరు అవ్వవచ్చు లేగా అటువంటి కార్యక్రమములను గమనించేవారిగా మాత్రమే కానీ పాల్గొనే వారిగా ఉండకుండునట్లు హాజరవ్వవలెను.